మున్సిపాలిటీకి ఇంపు-ప్రజలకు కంపు

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం మున్సిపాలిటీలో కొన్ని రోడ్లపై ముక్కు మూసుకొని వెళ్లాల్సిందే. కోటానుకోట్లతో అందమైన సిమెంట్ రోడ్లు వేసినా మున్సిపల్ అధికారులు తీరు మారక పోవటం వల్ల అమలాపురం పట్టణం నల్ల వంతెన బైపాస్ రోడ్డు నిత్యం చెత్తతో అధ్వానంగా తయారయ్యింది. కోట్లాది రూపాయలు వెచ్చించి సీసీ రోడ్డు వేశారు. అయినా ప్రయోజనం కనిపించడం లేదు. రోడ్డు వెంబడి కంపోస్టు పట్టించుకునే అధికారే లేరు. కంపోస్ట్ యార్డ్‌లో లక్షలు వెచ్చిస్తున్నా ఈ పరిస్థితిలో మార్పులేదు. ఆ దారి వెళ్లాలంటే దుర్వాసన వెదజల్లుతోంది. మున్సిపల్ చైర్మన్ రెడ్డి నాగేంద్రమణి పర్యటనలు చేసి ఇటువంటి వాటిపై దృష్టి పెట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

అచ్చెన్నాయుడు వ్యాఖ్యలను ఖండించిన క్రిస్టియన్ వైసీపీ నేతలు

విశాలాంధ్ర - జగ్గంపేట : టీడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు బైబిల్‌లో చెప్పినట్లుగా ఉన్నాయని వ్యాఖ్యానించడాన్ని వైసిపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ జోనల్ ఇన్‌చార్జి జాన్ వెస్లీ ఖండించారు. జగ్గంపేట ఆయన స్వగృహంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అచ్చం నాయుడు నిర్వహించిన ప్రెస్ మీట్‌లో బైబిల్ గురించి ప్రస్తావించవలసిన అవసరం ఏం వచ్చిందని మండిపడ్డారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీల మేనిఫెస్టోను ఒక భగవద్గీతగా, ఒక బైబిల్‌గా, ఒక ఖురాన్‌గా భావించారన్నారు. బైబిల్లా మేనిఫెస్టోను పెట్టారని వ్యాఖ్యానించడం ఏమిటన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు మిమ్మల్ని చెప్పుతో కొట్టినట్లుగా ఓటుతో కొడతారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా సెక్రెటరీ విజయరాజు, పాస్టర్లు పాల్గొన్నారు.

అంబాజీపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈ స్టాంప్ కౌంటర్ ప్రారంభం

విశాలాంధ్ర - అంబాజీపేట : స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఈ స్టాంప్ కౌంటర్‌ను సబ్ రిజిస్ట్రార్ పి. శారద కుమారి శుక్రవారం ప్రారంభించారు. కామన్ సర్వీస్ సెంటర్ ఆధ్వర్యంలో పనిచేసే ఈ కౌంటర్ ద్వారా ఆన్ లైన్ నాన్ జ్యుడీషియల్ ఈ స్టాంపులు పొందవచ్చని ఆమె అన్నారు. ఆస్తుల కొనుగోలు, విక్రయాలు మొదలగు లావాదేవీలను పూర్తి చేయడానికి చెల్లింపులు ఆన్లైన్లో చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కామన్ సర్వీస్ సెంటర్ నిర్వహకులు విఎల్‌విఎన్ ప్రకాష్ రావు, సీనియర్ అసిస్టెంట్ మంచికంటి సుబ్బారావు, అసిస్టెంట్ నూకరత్నం, యల్. సురేష్, సబ్ రిజిస్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర - జగ్గంపేట : జగ్గంపేట పోలీస్ స్టేషన్ వద్ద శశి చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేశారు. గత 66 రోజులుగా దాతల సహకారంతో మజ్జిగను అందిస్తున్నారు. కొత్త నిఖిల్, అనూష సహకారంతో కొనిగొల్ల మాధవి జ్ఞాపకార్థం పంపిణీ చేశారు. గత నాలుగు రోజుల నుండి ఎండ తీవ్రత మరలా పెరగడంతో బాటసారుల దాహార్తిని తీర్చాలనే ఉద్దేశ్యంతో మజ్జిగను పంపిణీ చేస్తున్నట్టు ఫౌండేషన్ చైర్మన్ నరసింహారావు తెలిపారు.

విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర - ఏలేశ్వరం : విద్యార్థులు మద్యపానం ధూమపానం మాదకద్రవ్యాలు వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఏలేశ్వరం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డి. సునీత పిలుపునిచ్చారు. కళాశాలలో జన విజ్ఞాన వేదిక, మద్యపానం వ్యతిరేక కమిటీ కాకినాడ జిల్లా వారి సమన్వయంతో ప్రిన్సిపాల్ డి. సునీత అధ్యక్షతన విద్యార్థులతో నాటక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు యవ్వనదశలోనే చెడు వ్యసనాలకు ఆకర్షితులయ్యే ప్రమాదం ఉందన్నారు. తమ బంగారు భవిష్యత్తును ఏర్పాటు సమయంలో చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయక కార్యదర్శి సింహాచలం, జన విజ్ఞాన వేదిక కన్వీనర్ డాక్టర్ సూర్యనారాయణ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రయాగమూర్తి, అధ్యాపకులు రామారావు జై శ్రీనుబాబు, డివిఎస్ లక్ష్మి, వీరభద్రరావు, ప్రసాద్, భారతి, బంగారాజు, చిన్నబాబు, అనురాధ, సత్య గౌరీ, ధర్మరాజు విద్యార్థులు ఉన్నారు.

శర వేగంగా నిడదవోలు అభివృద్ధి

విశాలాంధ్ర - నిడదవోలు : పట్టణంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అన్నారు. నిడదవోలు మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్మన్ భూపతి ఆదినారాయణ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పట్టణంలో అభివృద్ధి కుంటుపడిందని, జగన్ ప్రభుత్వంలో పట్టణ సుందరీకరణకు అత్యధిక నిధులు కేటాయించడంతో పట్టణంలో పలు అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే పట్టణంలోని పలు రోడ్లను సిసి రోడ్లుగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ కె.వి పద్మావతి, వైస్ చైర్మన్ లు గంగుల వెంకటలక్ష్మి, యలగడ బాలరాజు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు న్యాయం చేయలేకపోతున్నా

విశాలాంధ్ర - సీతానగరం: గ్రామ ప్రజలకు న్యాయం చేయలేక పోతున్నానని సింగవరం సర్పంచ్ సంగన చినపోసియ్య అన్నారు. మండలంలో గల సింగ వరం గ్రామ పంచాయతీ పరిధిలో ఎన్‌టిఆర్ కొలనీలో రోడ్ల దుస్థితిపై విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చినపోసియ్య విలేకరులతో మాట్లాడుతూ పంచాయతీలో నిధులు లేకపోవడం వల్ల రోడ్లు డ్రైనేజీలు పారిశుద్ధ్య నిర్వహణ గ్రామంలో అస్తవ్యస్తంగా ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ కాలనీలో మోకాళ్ళ లోతు నీటు నిలిచి ప్రజలు విష జ్వరాలతో బాధపడుతున్నారని అధికారులు దృష్టికి తీసుకువెళ్లినా ఈ సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. దీనిపై ఎమ్మెల్యే స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

787 సర్టిఫికెట్లు నేడే పంపిణీ

విశాలాంధ్ర - కరప : కరప గ్రామపంచాయతీ సచివాలయం వన్‌లో జగనన్న సురక్ష పథకంలో భాగంగా 787 సర్టిఫికెట్స్‌ను శనివారం కాకినాడ రూరల్ శాసనసభ్యులు, మాజీ మంత్రి కురసాల కన్నబాబు చేతులకు మీదుగా అందించేందుకు సిద్ధం చేశామని ఆర్డీవో వివి సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో పాఠం శెట్టి నారాయణమూర్తి, తహసీల్దార్ పొన్నమండ శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ నిధులతో పనిముట్లు కొనుగోలు చేయాలి

ఏఐటీయూసీ ధర్నా

విశాలాంధ్ర - కాకినాడ : ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధ సంఘం) కాకినాడ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాసరావు అధ్యక్షతన శుక్రవారం కాకినాడలో శారదా దేవి గుడి వద్దనున్న కాకినాడ నగరపాలక సంస్థ మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మిక సమస్యలపై నిరసన ధర్నా జరిగింది.

ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ముందుగా శారదా దేవి గుడి సెంటర్ నుండి ప్రదర్శనగా మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకుని మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు పనిముట్లు కొరత తీర్చాలని, ఆప్కాస్‌లో ఉన్న కార్మికులను పర్మినెంట్ చేయాలని, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని తదితర నినాదాలతో సుమారు గంటసేపు కాకినాడ కార్పొరేషన్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి తోకల ప్రసాద్ మాట్లాడుతూ కాకినాడ నగరపాలక సంస్థ మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు పనిముట్లు కొరత ఏర్పడిందని, సిబ్బందికి తగినంత పనిముట్లు లేని కారణంగా పని కుంటుపడుతున్నదని తెలిపారు. పుష్ గార్డ్ బండ్లు, డబ్బాలు, చీపుర్లు, కొంకిళ్లు, పారలు మొదలగు పనిముట్లు కావాలని, చాలా పుష్ గార్డ్ బండ్లు రిపేర్‌లో ఉన్నాయని కనీసం రిపేర్లు కూడా చేయించడం లేదని, కార్మికులే చేయించుకోవాలని సానిటరీ ఇన్స్పెక్టర్లు కార్మికులపై ఒత్తిడి తీసుకువస్తున్నారని, ప్రసాద్ అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు పనిముట్లు కాకినాడ కార్పొరేషన్ ద్వారా వసూలు చేస్తున్న చెత్త పై యూజర్ చార్జీలు, ఇంటి పన్నులు వసూలు, తడి పొడి చెత్త వల్ల టెండర్ ద్వారా వస్తున్న నిధులతో కొనాలని ప్రసాద్ అన్నారు. ఆప్కాస్ కార్మికులందరికీ పండగ సెలవులు పూర్తిగా వర్తింప చేయాలని, పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రసాద్ అన్నారు.

ధర్నా అనంతరం మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తదితర సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ మహేష్ కుమార్ రవిరాలకి అందజేశామని ప్రసాద్ అన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ సమస్యలపై సానుకూలంగా స్పందించారని ప్రసాద్ అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం కాకినాడ కమిటీ నాయకులు ప్రధాన కార్యదర్శి తుపాకుల లక్ష్మీనారాయణ, కౌలు శ్రీను, కౌలు సత్యనారాయణ, బంగారు రాజేష్, నక్క లక్ష్మణ్, కదారి సత్యనారాయణ, ఎల్లారావు, వద్దాది శ్రీనివాసరావు, బంగారు దుర్గ, జానపల్లి అప్పన్న, తదితర 14 సర్కిల్లో ఉన్న నాయకులు, యూనియన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

విశాలాంధ్ర - కిర్లంపూడి : పేదల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. శుక్రవారం కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో బ్లాక్ లెవెల్ పబ్లిక్ హెల్త్ యూనిట్ నూతన భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన అన్ని మౌలిక వసతులు సమకూర్చడం ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. సుమారు 50 లక్షల రూపాయలతో నిర్మించనున్న ఈ భవన సముదాయంలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకులు పంతం గాంధీమోహన్, ఎంపీపీ తోట రవి, తోట గాంధీ, గ్రామ సర్పంచ్ మొల్లేటి గంగభవాని గంగాధర్, ఎంపీటీసీ బొడ్డేటి నాగలక్ష్మి గోవిందు, జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు, కిర్లంపూడి సొసైటీ అధ్యక్షుడు చదలవాడ బాబి, వైస్ జగపతినగరం మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు, వైస్ ఎంపీపీ బొడ్డేటి గణపతి, భూపాలపట్నం ప్రసాద్, మండల వైసిపి అధ్యక్షులు దోమాల గంగాధర్, ఏఎంసి డైరెక్టర్ తోట విష్ణు, ఎస్ఆర్ పాలెం, తామరాడ, గోనేడ సర్పంచ్‌లు తోట అయ్యన్న, అల్లు విజయకుమార్, పట్టు చంటిబాబు, మందేటి పెద్దిరాజు, రామచంద్రాపురం ఎంపిటిసి బందారు ప్రసాద్, శెట్టి సోమరాజు, బిరుసు రాజేష్, ఏపిఎంఎస్ ఐడిసి, డిఇ నీలం శ్రీను, కాంట్రాక్టర్ నున్న ప్రసాద్, శరకణం పెద్దకాపు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ సెక్యూరిటీ ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ధర్నా

విశాలాంధ్ర - ఏలేశ్వరం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సేవ సుప్రీం డిటెక్టివ్ అండ్ సెక్యూరిటీ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ కాంటాక్ట్ బేసిక్‌లో పనిచేస్తున్న ఆరుగురు మహిళలకు ఎటువంటి నోటీసులు లేకుండా తొలగించినందుకు సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా నాయకత్వంలో గురుకుల పాఠశాల బయట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ ఆర్గనైజేషన్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేష్ మాట్లాడుతూ స్థానిక గురుకుల పాఠశాలలో 2019 మార్చి నుండి సేవా సుప్రీం డిటెక్టివ్ అండ్ సెక్యూరిటీ గార్డ్ పనిచేస్తున్న లోసూరి విజయ, నెయ్యిగాలపు దేవి, పాండ్రంకి వరలక్ష్మి, జగన్నాథం ప్రభావతి మురళ్లవిజయ మహిళలు పనిచేసేవారుని, వీరికి ఏడు వేల రూపాయలు చొప్పున జీతం ఇచ్చేవారని తెలిపారు. వీరికి గత ఐదు నెలలుగా జీతాలు రాకపోవడంతో మూడు రోజులు సమ్మె చేశారని, దీంతో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వారిని విధుల నుంచి తొలగించారని తెలిపారు. ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఆరుగురు మహిళలను తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. తొలగించిన వారిని వెంటనే విధుల్లో తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళన తీవ్రతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కందుల ప్రసాద్ బాధితులు లోసూరి విజయ, నెయ్యిగాలపు దేవి, పాండ్రంకి వరలక్ష్మి, జగన్నాధపు ప్రభావతి తదితరులు ఉన్నారు.

జగనన్న ఆణిముత్యానికి కలెక్టరమ్మ ఆసరా

విశాలాంధ్ర - కాకినాడ : జగనన్న ఆణిముత్యానికి కాకినాడ జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా కొండంత ఆసరాగా నిలిచారు. పేదరికం పైచదువుకు అడ్డంకిగా ఉందని.. సాయం చేయాలంటూ అడిగిందే తడవు సత్వరం సాయమందించారు. జగ్గంపేట మండలం, రాజపూడి గ్రామానికి చెందిన నంగన అక్షయ స్థానిక ఉన్నత పాఠశాలలో చదివి, పదో తరగతి పరీక్షల్లో 600 మార్కులకుగాను 585 మార్కులు సాధించింది. నియోజకవర్గం స్థాయిలో మొదటి ర్యాంకును కైవసం చేసుకోగా..జిల్లాస్థాయిలో మూడో స్థానంలో నిలిచింది. రాష్ట్ర ప్రభుత్వం మట్టిలో మాణిక్యాలకు తగిన గుర్తింపు ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన జగనన్న ఆణిముత్యాల కార్యక్రమం ద్వారా ప్రతిభా పురస్కారం కూడా అందుకుంది. ఇంటర్‌లోనూ ఆపై ప్రవేశ పరీక్షలోనూ ప్రతిభచూపి ఐఐటీలో చేరాలనే లక్ష్యంతో టాలెంట్ టెస్ట్ రాసి ఓ ప్రముఖ జూనియర్ కళాశాలలో ప్రవేశం పొందింది. అయితే రెండేళ్లకు కలిపి రూ. 3,20,000 అవుతుందని యాజమాన్యం చెప్పడంతో ఆర్థిక పరిస్థితి సహకరించకపోవడంతో అక్షయ తండ్రి సత్యనారాయణ జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లాను ఆశ్రయించారు.

అమ్మాయి కలను సాకారం చేసేందుకు సాయం చేయాలని..కార్పొరేట్ ఇంటర్మీడియెట్ విద్యకోసం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. తక్షణం ప్రతిభావంతురాలైన అక్షయకు ఎలాగైనా సహాయం చేసి.. జీవితంలో ఉన్నతంగా ఎదిగేలా చేయాలనే ఉద్దేశంతో రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కార్పొరేట్ సామాజిక బాధ్యత ద్వారా శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో చేరేలా చేశారు. హాస్టల్ ఫీజుతో సహా రెండేళ్లపాటు ఉచితంగా చదువుకునేలా ఏర్పాటు చేశారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అక్షయ, ఆమె తండ్రి సత్యనారాయణ కలెక్టర్ కృతికా శుక్లాను కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా అక్షయకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేసి.. ఈ రెండేళ్లు బాగా చదివి ఐఐటీ కలను సాకారం చేసుకోవాలని..ముమ్ముందు ఏ సహాయం కావాలన్నా అందిస్తానని తెలిపారు. అక్షయ తండ్రి రైస్‌మిల్లులో గుమస్తాగా పనిచేస్తుండగా..తల్లి అంగన్‌వాడీ టీచర్‌గా పనిచేస్తున్నారు.

కౌన్సిల్ సమావేశం గందరగోళం

'జీరో'అవర్ పై వాగ్వివాదం

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట మునిసిపల్ కౌన్సిల్ సమావేశం గందరగోళంగా మారింది. జీరో అవర్ కావాలని అడిగిన కౌన్సిలర్లకు జీరో అవర్ ఇవ్వక పోవడంతో సీనియర్ కౌన్సిలర్ పితాని కృష్ణ సమావేశం నుంచి వాకౌట్ చేశారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు మునిసిపల్ కౌన్సిల్ హాలులో చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం ప్రారంభమైంది. తొలుత మునిసిపల్ కో ఆప్షన్ సభ్యులు దవులూరి సుబ్బారావు మాట్లాడుతూ ఇటీవల తాను పాము కాటుకు గురికాగా తాను కొంత కాలం వైద్య సేవలు పొందినట్టు చెప్పారు. ఆ సమయంలో మునిసిపల్ కౌన్సిల్ సభ్యులు అందరూ తాను త్వరగా కోలుకోవాలని ప్రార్థనలు చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. తదుపరి నూతనంగా భాద్యతలు చేపట్టిన మునిసిపల్ కమిషనర్ జె రామారావు తనను పరిచయం చేసుకున్నారు. అనంతరం చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ ఎజెండా చదవాలని రూలింగ్ ఇవ్వడంతో ఒక్క సారిగా అధికార ప్రతిపక్ష సభ్యులు తదితరులు లేచి జీరో అవర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనిపై చైర్ పర్సన్ మాట్లాడుతూ మొదట ఎజెండా పై చర్చ జరగాలని తదుపరి జీరో అవర్ విషయం పరిశీలిస్తానని చెప్పడంతో సమావేశంలో గందరగోళం నెలకొంది. ప్రతిపక్ష కౌన్సిలర్ బలుసు శ్రీనివాసు, అధికార పక్ష కౌన్సిలర్ పితాని కృష్ణలు చైర్ పర్సన్ పోడియం వద్దకు వెళ్ళిపట్టణంలో నెలకొన్న సమస్యలు చర్చించడానికి జీరో అవర్ ఇవ్వాలని పట్టుబట్టారు. ఈ దశలో మునిసిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజెస్ జోక్యం చేసుకుని సభ్యులు పోడియం వద్ద నుంచి తమతమ సీట్ల వద్దకు వెళ్ళాలని విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని అన్ని వార్డులలో సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి జీరో అవర్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీనికి చైర్ పర్సన్ సమాధానమిస్తూ మొదట ఎజెండా అంశాలపై చర్చ జరగాలని అనంతరం జీరో అవర్ ఇస్తామని చెప్పారు. అప్పుడే అజెండా చదవాలని రూలింగ్ కూడా యివ్వడంతో మునిసిపల్ అధికారి ఎజెండా చదవడం ప్రారంభించారు. ఈ దశలో వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజెస్ తిరిగి జోక్యం చేసుకుంటూ ఎజెండాలోని 20వ అంశంపై చర్చ జరగాలని, మిగిలిన ఎజెండా అంశాలను ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నట్లు ప్రకటించారు.

సకల సౌకర్యాలతో ఎంఎస్ఎన్ పీజీ క్యాంపస్

విశాలాంధ్ర - కాకినాడ : విద్యార్థులకు సకల సౌకర్యాలతో ఎంఎస్ఎన్ పీజీ క్యాంపస్‌ని మరింత అభివృద్ధి చేస్తామని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కే పద్మరాజు తెలియజేశారు. నన్నయ యూనివర్సిటీ వైస్ ఛైర్మన్‌గా మొదటిసారిగా డాక్టర్ కె పద్మరాజు, కాకినాడ ఎంఎస్ఎన్ పీజీ క్యాంపస్‌కు రావడం జరిగింది. ముందుగా విద్యాదాత సత్య లింగ నాయకర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే మూడు సంవత్సరాల్లో ఎంఎస్ఎన్ సెంటర్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. కొన్ని పనులు ప్రారంభించేందుకు టెండర్లు కూడా పిలవడం జరిగిందని తెలిపారు. 50 ఎకరాలలో పిజి సెంటర్ ఉందని చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు చేసి సంరక్షించుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కమల కుమారి, డాక్టర్ ప్రశాంతిలు పాల్గొన్నారు.

కలెక్టర్‌చే హనికి అక్షర అభ్యాసం

విశాలాంధ్ర - ఉప్పలగుప్తం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం నక్కారామేశ్వరం గ్రామానికి చెందిన కొప్పాడి రాంబాబు, నాగలక్ష్మి దంపతుల కుమార్తె హని అరుదైన వ్యాధితో బాధపడడాన్ని తల్లిదండ్రుల ద్వారా తెలుసుకొని ఆరోగ్యం భవిష్యత్తు గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గత అక్టోబర్ నెలలో మానవతను చాటుకునే విధంగా కోటి రూపాయలు మంజూరు చేసిన విషయం తెలిసిందే. శుక్రవారం హని విద్యా భ్యాసం నిమిత్తం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రత్యేక చొరవ తీసుకొని స్థానిక కలెక్టరేట్‌లో ముందుగా ఆయన చాంబర్లో పాప హనీకి అక్షరాభ్యాసం చేయించి, ఉన్నత ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ ఢిల్లీ పబ్లిక్ స్కూలు కామనగరు సమనసలో ఉచితంగా ప్రవేశం కల్పించారు. ఈ కార్యక్రమంలో హని తల్లిదండ్రులు కొప్పాడి రాంబాబు నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - అనపర్తి : రాష్ట్రంలో అర్హులైన ఏ ఒక్కరూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, సేవలు అందలేదనే పరిస్థితి ఉండకూడదనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం జగన్ పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పథకాలు అందుతున్నప్పటికీ వివిధ కారణాల వలన ఎవరికైనా సంక్షేమ పథకాలు, సేవలు అందకపోతే అందించడమే జగనన్న సురక్ష ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), జడ్పిటిసి సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు సత్తి శ్రీనివాసరెడ్డి, తదితరులు ఉన్నారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

జగన్‌ది దగా ప్రభుత్వం

విశాలాంధ్ర - నిడదవోలు : రాష్ట్రంలో ఉన్నది జగన్ నవరత్నాల ప్రభుత్వం కాదని దగా ప్రభుత్వమని రేఖ భాస్కరరావు విమర్శించారు. వామపక్ష పార్టీలు ఇచ్చిన పిలుపుమేరకు నిడదవోలు డివిజనల్ విద్యుత్ ఇంజనీర్ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రేఖా భాస్కరరావు మాట్లాడారు. నవరత్నాల పేరిట రాష్ట్ర ప్రజలను జగన్ ప్రభుత్వం మోసగిస్తున్నదన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను భారీగా పెంచి వినియోగదారులపై రూ. 3,600 కోట్లు భారం మోపిందన్నారు. స్మార్ట్ మీటర్లు, ట్రూ అప్ చార్జీలు, ఫిక్సిడ్ చార్జీలు పేరుతో అధిక విద్యుత్ ఛార్జీలను పెంచడాన్ని సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాముడూరి నాగేంద్ర ప్రసాద్, క్రొవిడి నాగరాజు ,పాలమూరు రామాంజనేయులు, కోసూరి శ్రీను, మామిడి సన్యాసిరావు, రొంగల శ్రీను, పెంటపాటి వెంకటరావు, బద్ధి సూరిబాబు, జల్లా వెంకటేశులు, చోడిశెట్టి లోవరాజు,పోలుమాటి తాతబ్బాయి,గాడి రవి,క్రొవ్విడి మస్తాన్ క్రొవ్విడి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

సీతానగరం ఎస్ఐగా చిరంజీవి

విశాలాంధ్ర - సీతానగరం: సీతానగరం మండలంకు నూతన ఎస్ఐగా కె.చిరంజీవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ విలేకరులతో మాట్లాడుతూ పామరు నుండి సాధారణ బదిలీల్లో బాగంగా సీతానగరం పోలీస్ స్టేషన్ కు బదిలీ అయినట్టు తెలిపారు. మండలంలో లా అండ్ ఆర్డర్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎస్పి ఆదేశాల మేరకు అసాంఘిక కార్యకలాపాల పై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా లా అండ్ ఆర్డర్ నిర్వహణకు అవసరమైన చర్యలు చేపడతామన్నారు. పోలీసులకు ప్రజలు కూడా సహాయ సహకారాలు అందించాలని కోరారు.

ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక స్పందనకు 31 అర్జీలు

విశాలాంధ్ర - కాకినాడ : ఎస్సీ, ఎస్టీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ స్పందన హాలులో ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ.. జిల్లా రెవెన్యూ అధికారి కె శ్రీధర్ రెడ్డి, జెడ్పీ సీఈవో ఎ.రమణారెడ్డిలతో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వచ్చిన వినతులను ఆయా శాఖల అధికారులకు పంపించి నిర్దిష్ట గడువులోగా పరిష్కారించవలసిందిగా ఆదేశాలిచ్చారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు, కలెక్టరేట్ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

విశాలాంధ్ర - కిర్లంపూడి : కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలలో విద్యను అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. శుక్రవారం కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓలు టి. జోసఫ్, మక్కా చిన్నారావుల ఆధ్వర్యంలో జగనన్న విద్యా కానుక కిట్లను ఎమ్మెల్యే చంటిబాబు చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఎంపీపీ తోట రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి చంటిబాబు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటిబాబు మాట్లాడుతూ నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో అదనపు అదనపు తరగతి గదుల నిర్మాణంతో పాటు విద్యార్థులకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం మాజీ ఎమ్మెల్యే, వైసిపి నాయకులు పంతం గాంధీమోహన్, తోట గాంధీ, గ్రామ సర్పంచ్ మొల్లేటి గంగభవాని గంగాధర్, ఎంపిటిసి బొడ్డేటి నాగలక్ష్మి గోవిందు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

త్వరితగతిన కాలువ పనులు ప్రారంభించాలి

విశాలాంధ్ర - మండపేట : నియోజక వర్గంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో ఇబ్బడిముబ్బడిగా ఆకుమడులు వేసుకుంటున్న రైతులకు నీరందక మడులు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో ఉన్న రామచంద్రుడు, కపిలేశ్వరపురం మండలం నిడసనమెట్ట కాలువల్లోకి నీరు సరిగా రావడం లేదని రైతులు చెప్పడంతో శుక్రవారం ఈ రెండు కాలువలను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీరా చూసాక తూటు, గుర్రపుడెక్క, చెత్తా చెదారాలతో మూసుకు పోయిందన్నారు. ఇలా వుంటే నీరు పారడం కష్టమే సన్నారు. ఫలితంగా ఆకుమడులు ఎండిపోతున్నాయన్నారు. జూన్ 5న కాలువలు విడిచి పెట్టినప్పటికీ పూడిక పేరుకు పోవడం వల్ల నీరు ప్రవహించడం లేదన్నారు. రైతు శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని త్వరిత గతిన పూడిక తీత పనులు పూర్తి చేసి రైతులకు నీరందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఆయన వెంట టీడీపీ నాయకులు పాలచర్ల శిరీష్, సిద్దిరెడ్డి రామకృష్ణ, మచ్చా నాగబాబు, గొల్లపుంత రైతులు ఉన్నారు.

మార్కెట్‌ను స్మశానంలోకి మార్చడం తగదు

విశాలాంధ్ర - గొల్లప్రోలు : కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం గొల్లప్రోలు పట్టణంలోని ఎన్నో ఏళ్ళుగా ఉన్న మార్కెట్ ను అక్రమంగా తరలింపు చేసి, రాజుచెరువు దగ్గర గల స్మశానంలోకి మార్కెట్‌ని మార్చడం తగదని మాజీ ఎమ్మెల్యే వర్మ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం గొల్లప్రోలు నగర పంచాయతీలో మార్కెట్‌లోని దుకాణదారులు నిరసన వ్యక్తం చేయగా వారికి మాజీ ఎమ్మెల్యే వర్మ సంఘీభావం తెలిపారు. ఈ సందర్బంగా వర్మ మాట్లాడుతూ హిందూ సాంప్రదాయం ప్రకారం భర్త బ్రతికి ఉండగా స్మశానానికి భార్య వెళ్ళకూడదని, తండ్రి బ్రతికి ఉండగా పిల్లలు కూడా వెళ్ళకూడదని తెలియజేస్తున్నదని, అటువంటి స్మశానంలో షాపులు పెట్టి, సంప్రదాయాలకు విరుద్ధంగా గొల్లప్రోలు నగరపంచాయితీకి చెందిన మార్కెట్ అక్కడకు తరలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ తరలింపుకు ఎట్టి పరిస్థితిలో ఒప్పుకునేది లేదని, ఈ విషయంపై తాము హైకోర్ట్‌కి కూడా వెళతామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి నాయకులు గుండ్ర సుబ్బారావు, ఉలవకాయాల దేవేంద్రుడు, బస్వా సత్యనారాయణ, చేదులురి సత్యనారాయణ, దువ్వ తాతాజీ, గండే నాగేశ్వర రావు, దొమ్మేటి మనోహర్, వెన్నా బాపిరాజు, లింగం రాజు, గుళ్ళ సుబ్బయ్య, మడికి ప్రసాద్, మల్లిపూడి వీరబాబు తదితరులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

గ్యాస్ బండ లీక్ అయ్యి తాటాకిల్లు దగ్ధం

విశాలాంధ్ర-టి నరసాపురం: ఏపిగుంట గ్రామంలో గ్యాస్ బండ లీక్ అయ్యి బొక్కా గంగరాజు తాటాకిల్లు శుక్రవారం దగ్ధం అయింది. తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్య దర్శి శీలం వెంకటేశ్వరరావు,తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి తోట లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ నాయకులు సంఘటన స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించి కూరగాయలు, 8500 రూపాయిలు నగదు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధైర్య పడవద్దు తెలుగు దేశం పార్టీ అండగా వుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సాధనాల బూసిబాబు, కె రాంబాబు, కోరకొండ వెంకట భద్రం,ఇస్తిన వీరబాబు, కె రాజా,సంక్రాంతి సతీష్ , వీరంకి నాగు,గెద్దల, శీను, కంకిపాటి బాబీ, కోరుకొండ ఆంజనేయులు, బచ్చల వెంకటేశ్వరరావు, తాటికొండ వెంకటేశ్వరరావు ,కె వాసు, పెద్ద బాజీ సాహెబ్,తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు రూ.10లక్షలు మంజూరు

విశాలాంధ్ర- కొయ్యలగూడెం : మండలంలో తాగునీటి ఎద్దడి లేకుండా ప్రజా దాహార్తిని తీర్చడమే ప్రధాన లక్ష్యమని జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి శ్రీలక్ష్మి విష్ణు పేర్కొన్నారు. పరింపూడి పంచాయతీలో త్రాగునీటి అవసరాల కోసం సర్పంచ్ ముప్పిడి విజయ కుమారి, వార్డు సభ్యుల అభ్యర్థన మేరకు ఎస్సి, ఎస్టి ఏరియాలో రెండు బోర్లకు జిల్లా పరిషత్ నిధులనుండి రూ.10లక్షలు మంజూరు చేయించి శుక్రవారం తారకరామా నగర్ లో మంచినీటి బోరు పనులను సర్పంచ్, ఎంపీపీతో కలిసి భూమి పూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. అనంతరం దాసరి శ్రీలక్ష్మి మాట్లాడుతూ మండలంలో తాగునీటి అవసరాల కోసం నిధులు మంజూరు చేయించడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. సర్పంచ్ ముప్పిడి విజయకుమారి మాట్లాడుతూ తాగునీటి అవసరాల కోసం నిధులు మంజూరుకు హామీ ఇచ్చి మాట నిలబెట్టుకున్న జెడ్పీటీసీ సభ్యులకు పరింపూడి ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంజిమల రామారావు, స్టేట్ ఫుడ్ కమిషన్ మెంబర్ గంజిమాల దేవి, జిల్లా వైసిపి ప్రధాన కార్యదర్శి దాసరి విష్ణు,ఎంపీపీ ఎక్స్ ఎంపీపీ మట్టా సత్తిపండు, మండల పరిషత్ వైస్ ఎంపీపీ మట్ట వనజ,ఉప సర్పంచ్ సంకు కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

చిన్నంపేటలో మర్సకట్ల ప్రభాకర్ సంతాప సభ

విశాలాంధ్ర-చాట్రాయి : ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సిపిఎం నాయకులు మర్సకట్ల ప్రభాకర్ కు అరుణాంజలి అర్పించారు. శుక్రవారం చాట్రాయి మండలం చిన్నంపేట దళితవాడలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సామాజిక చైతన్య వేదిక జై భీమ్ యువసేన ఆధ్వర్యంలో శుక్రవారం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన తిరువూరు సిపిఎం నాయకులు మర్సకట్ల ప్రభాకర్ రైతు సంఘం సమావేశంనుంచి తిరిగి వస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించారు.ఆయనకు చాట్రాయి మండలం ప్రజా ఉద్యమాలతో షుమారు 30ఏళ్ళ సంబంధం వుంది. ఈ సందర్భంగా కొమ్ము ఆనందం ఈవి శ్రీనివాస్ కొమ్ము నాగేశ్వరరావు మాట్లాడుతూ తన నిత్య జీవితంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా నమ్మిన సిద్ధాంతం కోసం ఆశయాలకోసం తుదిశ్వాస విడిచే వరకూ పోరాడుతున్నారు.జైబీమ్ యువసేన నాయకులు కొమ్ము నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-ఆకివీడు: ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందజేసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి జగన్ ఈ గడపగడపకు ప్రభుత్వం అనే కార్యక్రమం చేపట్టి 150 రోజులు దాటి ప్రజల నుండి విశేష స్పందన వస్తుందని డిసిసిబి చైర్మన్, ఉండి నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ పివిఎల్ నరసింహా రాజు అన్నారు. శుక్రవారం చినకాపవరంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం మాటలు చెప్పి ఊగిపోయే ప్రభుత్వం కాదని, నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడే ప్రభుత్వమన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎండగండి శ్రీను, ఎంపీపీ కటారి జయలక్ష్మి, మండల అధ్యక్షుడు ధనరాజ్, ఎంపీడీవో కే వాణి, రూరల్ బ్యాంక్ చైర్మన్ కేశిరెడ్డి మురళి, నంద్యాల సీతారామయ్య, మోటుపల్లి గంగాధర్, వైస్ చైర్మన్ పుప్పాల సత్యనారాయణ, చినకాపవరం సర్పంచ్ నాతిరెడ్డి ఆదిలక్ష్మి అన్నవరం, ఐ భీమవరం సర్పంచ్ గాలి సామ్రాజ్యం, కాట్రడ్డి మోహన్,షేక్ హుస్సేన్, కౌన్సిలర్ దొడ్డి జగదీష్, కేశిరెడ్డి దిలీప్, మోర జ్యోతి, జోగి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ల పంపిణీ

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: స్థానిక వ్యాపార వేత్త గొట్టుముక్కల వంశీరాజు వితరణతో వారి తాత కలిదిండి వెంకటరాజు, జానకమ్మ దంపతుల జ్ఞాపకార్థం పేద మహిళలకు 5కుట్టు మిషన్ లు రోటరీ క్లబ్ ద్వారా శుక్రవారం పంపిణీ చేశారు.స్థానిక రోటరీ కమ్యూనిటీ హాల్ లో రోటరీ అధ్యక్ష,కార్యదర్శులు దాకారపు గోపాల కృష్ణ,కార్యదర్శి వూడా రాంగోపాల్(గోపీ) నిర్వహణలో ఈ కార్యక్రమం జరిగింది.మహిళా సాధికారత కార్యక్రమం లో భాగంగా లిటిల్ ఏంజిల్స్ సంస్థ ప్రతినిధి తాండ్ర పద్మజ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ పొందిన ఐదుగురు మహిళలకు ఐదు కుట్టు మిషన్ లు అందచేశారు.రోటరీ అధ్యక్షుడు దాకారపు కృష్ణ మాట్లాడుతూ సమాజానికి సేవచేసే అవకాశం గత మూడు సంవత్సరాలు రోటరీ నేపధ్యంలో శక్తివంచన లేకుండా తమ వంతు సేవను అందించామని,దాత గొట్టుముక్కల వంశీరాజు తమ వంతు సహకారం అందించినందుకు కృతజ్ఞత లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల రాయపరాజు, 17 వ వార్డ్ కౌన్సిలర్ నంబూరి రామచంద్రరాజు,మంతెన సత్యనారాయణ రాజు,చామర్తి శ్రీరాములు, రొంగల దేవీప్రసాద్, బవిరిశెట్టి హనుమాన్ తిలక్, గణిత ఆనంద ప్రసాద్,ధనకుమార్, కొమ్ముకూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తునికాకు కార్మికులకు మిగులు నగదు ఇవ్వాలి

విశాలాంధ్ర - వేలేరుపాడు : తునికాకు సేకరణ చేసిన కార్మికులకు మిగులు నగదు వెంటనే ఇవ్వాలని కోరుతూ కుక్కునూరు మండల రేంజర్ కు సిపిఐఎంఎల్ ప్రజాపంథా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని తునికాకు కార్మికులకు ఇవ్వవలసిన బోనస్ లను వెంటనే విడుదల చేయాలని జంగారెడ్డిగూడెం డివిజన్ కార్యదర్శి ఎస్కే గౌస్ పేర్కొన్నారు. పేద కుటుంబాలు వారే తునికాకు సేకరణ చేస్తారనే విషయాన్ని ప్రభుత్వం గ్రహించాల్సిన అవసరం ఉందన్నారు. నెలలు గడుస్తున్న వారికి రావలసిన నగదు ఇవ్వకుండా ఆలస్యం చేయటం సరైన చర్య కాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గడ్డాల ముత్యాలరావు, పురెం లక్ష్మయ్య, డివిజన్ నాయకులు కట్టం ముత్యాలరావు, కట్టం వీరన్న, తిరుమలాపురం మేడేపల్లి, నార్లవరం సర్పంచులు సోడే విజయ, కట్టం రాంబాబు, మడివి రంగమ్మ, రామవరం, నార్లవరం ఎంపీటీసీలు సోయం చంద్రరావు, కట్టం రత్తమ్మ, కుంజ సత్తిబాబు, కారం రాజులు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య రథయాత్ర

విశాలాంధ్ర - రంగంపేట,అనపర్తి : రంగంపేట మండలం వడిశలేరు నుండి పెద్దాడ వరకు భవిష్యత్తుకు గ్యారంటీ జోన్ 2 చైతన్య రథయాత్ర రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.శుక్రవారం ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి చైతన్య రథయాత్ర ప్రారంభించగా వడిశలేరులో యాత్రకు మహిళలు హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు కె ఎస్ జవహర్, బండారు సత్యానందరావు, ఆదిరెడ్డి వాసు, బొడ్డు వెంకటరమణ చౌదరి, జ్యోతుల నెహ్రూ, బొడ్డు సత్తిరాజు, రెడ్డి సుబ్రమణ్యం, కుడిపూడి సత్తిబాబు, పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

జనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-పోడూరు: నేటి నుండి ప్రారంభం కానున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ సమస్యలు పరిష్కరించుకోవాలని ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు పేర్కొన్నారు. తూర్పుపాలెం ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రంగనాథరాజు మాట్లాడుతూ జగనన్న సురక్ష అమలును జిల్లా మండల అధికారులు అధికారులు, పాల్గొని 11 రకాల సమస్యలను పరిష్కరిస్తా రన్నారు.ఉదయం గం.10 నుంచి సాయంత్రం గం. 6వరకు ప్రతి సచివాలయానికి రోజుకొక గంట చొప్పున సందర్శించి సర్టిఫికెట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.కుల ధ్రువీ కరణ, ఆదాయ ధ్రువీకరణ, జనన ధ్రువీకరణ, మరణ ధ్రువీకరణ, కుటుంబ ధృవీకరణ, వివాహ ధ్రువీకరణ, లావాదేవి మ్యుటేషన్లు, ఫోన్ నెంబర్‌కు ఆధార్ అనుసంధానం, పంట సాగు హక్కు కార్డు వంటి ముఖ్యమైన పత్రాలను నేరుగా ప్రజల ఇంటి వద్ద నూతనంగా రూపొందించిన యాప్‌లో ప్రతిస్పందనలు నమోదు చేసుకొని వారి పత్రాలను సేకరించి టోకెన్ నెంబర్ ద్వారా వారి సమస్యను పరిష్కారం చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

దళితుల సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర-పోడూరు : దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకు వస్తే వాటిని పరిష్కరిస్తానని రాష్ట్ర యస్‌సి కమీషన్ సభ్యులు చెల్లెం ఆనంద ప్రకాష్ అన్నారు. పోడూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం తహసిల్దార్ ఆర్ వి కృష్ణారావు,అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్సీ కమిషన్ చెల్లెం ఆనంద ప్రకాష్ ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనంద ప్రకాష్ మాట్లాడుతూ మండలంలో దళితులపై ఏ విధమైన వేధింపులు గాని ఇతర అణిచివేత వంటివి ఏవైనా జరిగితే చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. యస్ సి యస్ టి చట్టాల పట్ల అందరికీ అవగాహన కల్పించలన్నారు. దళితులకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సదుపాయాలను వారి హక్కులను తెలియచేసారు సివిల్స్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేసి మండల స్థాయి అధికారులు గైర్ హాజరు కావడం పట్ల చెల్లెం ఆనంద ప్రకాష్ ఆగ్రహం వ్యక్తం చేసి గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ డి. సుహాసిని, ఎంపిపి సబ్బితి సుమంగళి సాగర్, సర్పంచ్ లు శెట్టిబత్తుల సువర్ణ రాజు, తానేటి బాబు రావు,దొమ్మటి శ్రీను,పద్మ నాభరాజు, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు,ఎయంసి డైరెక్టర్ గంటా గిరిబాబు,పైడి ఏసుబాబు,దేవస్థానం చైర్మన్ పోడూరి సాయిబాబా,పేరెంట్స్ కమిటీ చైర్మన్ బండి సుబ్బరాజు, ఏఎస్సై జెఈ విక్టర్, పంచాయతీ కార్యదర్శులు,రెవిన్యూ ఇన్స్పెక్టర్ కందుల రాంబాబు, వీఆర్ఓలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు మోటార్ వాహనాలు అందజేత

విశాలాంధ్ర - ఆలమూరు : అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రమైన ఆలమూరు పంచాయతీ కార్యాలయం వద్ద శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి శుక్రవారం మండలంలో ఉన్న ప్రత్యేక ప్రతిభావంతు లకు (దివ్యాంగులు) 10 త్రిచక్ర మోటార్ వాహనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో దివ్యంగులు కూడా దివ్యమైన వారేనని వారికి పూర్తిస్థాయిలో అండగా ఉండాలని సీఎం జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలు చాలా గొప్పవని, నవరత్నాలు పథకంలో భాగంగా దివ్యాంగులకు అనేక రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగా మరొక అడుగు ముందుకు వేసి మండలంలో ఒక్కొక్కటి 92,000 వేల రూపాయలు విలువచేసే త్రిచక్ర మోటార్ వాహనాలను దివ్యాంగులకు అంద జేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జడ్పిటిసి తోరాటి సీతామాలక్ష్మి రాంబాబు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం రామన్నపాలెంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్లకు డ్రైనులకు ఎమ్మెల్యే తలారి వెంకట్రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో మౌలిక సదుపాయాల కోసం నిరంతర కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీపీ కేవీకే దుర్గారావు మాట్లాడుతూ దేవరపల్లి మండలంలో దేవరపల్లి రామన్నపాలెం చెన్నై గూడెం యాదవోలు త్యాజంపూడి ఎర్నగూడెం గ్రామాలలో సిసి రోడ్లు డ్రైనులు నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలారి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ జి జనార్ధన రావు దేవరపల్లి మండల వైసీపీ అధ్యక్షుడు కూచిపూడి సతీష్ సర్పంచ్ కూచిపూడి బొల్లారావు, జెడ్పీటీసీ పొట్టి స్వర్ణలత, గోపాలపురం జడ్పిటిసి కె లలిత, తదితరులు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం చేరుకున్న అంగన్వాడీల పోరుయాత్ర

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: ఏపీ అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) సమస్యల పై జిల్లా పోరు యాత్ర శుక్రవారం మండల కేంద్రం ఉండ్రాజవరం చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సిహెచ్ మాణిక్యమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.బేబీ రాణిలు మాట్లాడుతూ ఐసిడిఎస్ బడ్జెట్ పెంపు, అంగన్వాడీలకు తెలంగాణ రాష్ట్రం కన్నా అదనంగా వేతనాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలని హెల్పర్ల ప్రమోషన్ లకు వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచాలని, భీమా సౌకర్యం అమలు తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. యాత్ర బృందంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏం.సుందర్ బాబు, అంగన్వాడీ జిల్లా నాయకులు ఏ.అజయ కుమారి, వై.సుజాత, డి.వెంకట లక్ష్మి, అన్నపూర్ణ, సిఐటియు ఉండ్రాజవరం మండలం కార్యదర్శి అబ్బు వెంకటేశ్వరరావు, సిఐటియు నాయకులు తూరుగోపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హెచ్చరికల బోర్డులు అందజేత

విశాలాంధ్ర - తాళ్లపూడి : మానవతా ఆధ్వర్యం లో పోలీసు శాఖ వారికి రెండు వైపులా స్టిక్కరింగ్ వేసిన హెచ్చరిక బోర్డులను అందించినట్లు మానవత సంస్థ జోడాల వెంకటేశ్వర రావు తెలిపారు .రాత్రి వేళల్లో మరియు పగటి వేళలో జరిగే ప్రమాదాల నివారణకు వినియోగపడేలా రేడియం స్టిక్కరింగ్ బోర్డులు అందచేసినట్లు స్టేషన్ హౌస్ అధికారి, యస్. ఐ వెంకట రమణ అన్నారు. మానవత చేసే కార్యక్రమాలు చాలా ఉన్నతముగా మరియు ప్రజోపయోగముగా చేస్తున్నారని జోడాల వెంకట్ ను అభినందించారు. వీటిని అత్యంత ప్రమాదకర ప్రదేశాలు ఉన్న చిడిపి గట్టు వద్ద మరియు ఎక్కువ ప్రమాదాలు జరిగే ప్రదేశాలలో గజ్జరం చెరువు మలుపు వద్ద ఏర్పాటు చేయిస్తాము అని యస్.ఐ వెంకట రమణ తెలిపారు. ఈ కార్యక్రమం లో చంద్రయ్య, సాయిన సుబ్బారావు, సభ్యులు అప్పన చంద్ర ధర గుప్త, పోలీసు శాఖ సిబ్బంది ఫణి, నాగేంద్ర, శివరాం, ఏ.యస్.ఐ వర ప్రసాద్, మానవత సభ్యులు పాల్గొన్నారు.

బీసీల రక్షణ చట్టం నిర్ణయం చారిత్రాత్మకం

విశాలాంధ్ర - కరప : బిసిలకు మొదటి నుంచి అండగా ఉన్నది తెలుగుదేశం పార్టీయేనని, బీసీ రక్షణ చట్టం చేస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు నిర్ణయించడం చారిత్రాత్మకం అని కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి అన్నారు. కరప మండలం గురజానపల్లిలోని అడివిపూడి గ్రామంలో ప్రజల భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీతో పాటు "వస్తున్నా మీ గ్రామానికి మీ అనంతలక్ష్మి" కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వారు నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజాసమస్యలను తెలుసుకుంటూ మినీ మేనిఫెస్టో పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాసరావు మాజీ జడ్పీటీసీలు బుంగా సింహాద్రి, మట్టా ప్రకాష్ గౌడ్ నాయకులు పచ్చినీడి చిన్నబాబు, కోటా శ్రీను, జొన్నగంటి గంగరాజు, పాలిక నాగబాబు, లంక శ్రీను, మాసా సత్యనారాయణ, చీపురుపల్లి జియేంద్రబాబు, యాసలపు కన్నబాబు, పులపకూర శుభ మహేష్, వై సుకుమార్, బొజ్జ భవాని సాంబశివరావు, గుత్తుల లక్ష్మీ, పలివెల గాయత్రి త్రిమూర్తులు, గొల్లపల్లి బుజ్జి, మద్దూరి స్వామి, పలివెల జానకిరామయ్య, గంజా రాంబాబు, పెమ్మాడి శ్రీను, దొమ్మేటి వెంకట రమణ, రెడ్డి వీర వెంకట సత్యనారాయణ, చాట్రా ఇమ్మానుయేలు తదితరులు పాల్గొన్నారు.

దశల వారిగా సమస్యలను పరిష్కరిస్తాం

విశాలాంధ్ర - శంఖవరం : దశలవారీగా సమస్యలను పరిష్కరిస్తామని శంఖవరం ఎంపీపీ పర్వత రాజబాబు తెలిపారు. శంఖవరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ పర్వత రాజబాబు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఇటీవలే శంఖవరం ఎంపీడీవోగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో గరగ శివరామ కృష్ణయ్యను మర్యాదపూర్వకంగా ఎంపిపి, వైస్ ఎంపిపి, సత్కరించారు. జగనన్న సురక్ష పథకంలో భాగంగా మండలంలో ఇప్పటికే షెడ్యూల్ విడుదలైందని రెండు బృందాలుగా గ్రామాలలో ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాలు అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తహసిల్దార్ కే సుబ్రహ్మణ్యం వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వర్షాకాలం తొలకరిలో ఇప్పటివరకు 228శాతం వర్షపాతం కురవాల్సిందిగా 150 మాత్రమే నమోదు అయిందని, వ్యవసాయ అధికారి పడాలి గాంధీ తెలిపారు. వివిధ రైతు భరోసా కేంద్రాలలో 40 కింటాలు ఆర్‌జిఎల్ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వరి విత్తనాలు కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని ప్రజా ప్రతినిధులు ఎంపీపీ పర్వత రాజబాబు, రామిశెట్టి ఏసుబాబు, ఈగల అప్పారావు, నడిగట్లనానాజీ కోరారు. రైతులకు గట్ల మీద వేసుకోవడానికి కందులు అందుబాటులో ఉన్నాయని ఏఓ తెలిపారు. వైద్యాధికారి శెట్టిబత్తుల రాజీవ్ ప్రజలకు అందే వైద్య సదుపాయాలను తెలియజేశారు. మండలంలో పలు గ్రామాలకు మంజూరయిన పనులు డ్రైనేజ్ నిర్మాణం దాదాపు పూర్తయిందని ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ తేజ తెలిపారు. జల్జీవన్ మిషన్ పనులను పూర్తి చేసి మంచినీరు అందించాలని కత్తిపూడి ఎంపీటీసీ సభ్యులు కోరారు. నాడు నేడు రెండో విడత 23 పాఠశాలలో పనులు పూర్తవుతున్నాయని అన్నవరం, కొత్తపల్లి గ్రామాలలో పాఠశాల భవన నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయని ఎంఈఓ సూరిశెట్టి వెంకటరమణ తెలిపారు. పాఠశాలలో విద్యా కమిటీ గుర్తించిన పనులు జరుగుతున్నాయన్నారు. శంఖవరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ పద్మావతి ఆశాఖలో జరుగుతున్న పనులను అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న తీరును వివరించారు. ఉపాధి హామీ పథకం ఏపీవోడి రాజ్ గోపాల్ ఆ శాఖలో జరుగుతున్న పనులను వివరిస్తుండగా సర్పంచులు, ఎంపీటీసీలు కలుగజేసుకుని ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి, రైతులకు అనుసంధానించేలా తీర్మానించి ఉన్నతాధికారులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నాగేష్, జడ్పిటిసి తరుం మల్లేశ్వరి, వైస్ ఎంపీపీలు దార వెంకటరమణ, ఈగల చిన్నములు, సర్పంచులు శెట్టిబత్తుల కుమార్ రాజా, కూనిశెట్టి మాణిక్యం, దూడల రామస్వామి, కార్యదర్శులు చక్రవర్తి, రామకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - ఆలమూరు : వైసీపీ ప్రభుత్వం అమలులోకి వచ్చిన తర్వాత గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధిని చూసి మరొకసారి వైసీపీ ప్రభుత్వానికి అవకాశం ఇవ్వండని కొత్తపేట శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ఆలమూరులో సర్పంచ్ నాతి లావణ్య కుమార్ రాజా,వైసిపి గ్రామ కమిటీ ప్రెసిడెంట్ రావాడ సత్తిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే చిర్ల పాల్గొన్నారు. గ్రామంలో ఆయన పర్యటిస్తూ ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకుంటూ వాటిపై అధికారులకు తగిన సూచనలు చేస్తూ గడపగడపకు సందర్శిస్తున్న సమయంలో మహిళలు అధిక సంఖ్యలో ఘన స్వాగతం పలికారు. అనంతరం రైతు బజారు వద్ద 35 లక్షల నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన షాపింగ్ కాంప్లెక్స్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జడ్పిటిసి తోరాటి సీతామాలక్ష్మి రాంబాబు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్లో మిగిలిన సీట్లకు పరీక్ష



విశాలాంధ్ర - శంఖవరం : శంఖవరం ఏపీ మోడల్ స్కూల్లో ఏడు, ఎనిమిది, తొమ్మిది తరగతులలో మిగిలిన. సీట్లకు శుక్రవారం ఉదయం పరీక్ష నిర్వహించినట్లు శంఖవరం ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణవేణి తెలిపారు ఏడవ తరగతి 20 మంది ఎనిమిదవ తరగతి 30 మంది 9వ తరగతి 15 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు తెలిపారు. పరీక్షలలో వచ్చిన మార్కులు ఆధారంగా జూన్ 4వ తేదీన ఎంపికైన విద్యార్థులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి నోటీసు బోర్డులోవారి పేర్లను ఉంచడం జరుగుతుందని ప్రిన్సిపల్ కృష్ణవేణి తెలిపారు.

పలు అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శుక్రవారం చైర్ పర్సన్ బత్తిన లక్ష్మి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా పట్టణంలోని 15 వ వార్డులో కల్వర్టు నిర్మాణానికి రూ.5లక్షలు,17 వ వార్డులో కల్వర్టు నిర్మాణానికి రూ.7 లక్షలు,18 వ వార్డులో రెండు సీసీ రోడ్లకు రూ.8.40 లక్షలు, దాంగే నగర్ లో నూతన బోరు నిర్మాణానికి రూ.8 లక్షలు,రెండవ వార్డుకు పైప్ లైన్ కు రూ. 2 లక్షలు,శానిటేషన్ కంఫోర్టబ్ల్ బిల్ నిమిత్తం రూ.14 లక్షలు,డస్ట్ బిన్ ల కొను గోళ్లకు రూ.3 లక్షలను కౌన్సిల్ లో ప్రతిపాదించారు. స్థానిక అల్లూరి సీతారామరాజు మున్సిపల్ పార్కు నందు జిమ్ ఏర్పాటు చేయడానికి అవసరమైన పరికరాలు కొనుగోలు చేసినందుకు రూ. 6.65 లక్షలు కాంట్రాక్టర్ కు చెల్లించడానికి మున్సిపల్ కౌన్సిల్ ముందుంచగా కౌన్సిల్ ఆమోదించింది. అలాగే పట్టణ ప్రజలు పన్నులు చెల్లించడానికి మొబైల్ టెర్మినల్స్ ను ఏర్పాటు చేశామని వాటి చెల్లింపుల కోసం రూ .89 వేలు చెల్లించడానికి కౌన్సిల్ ముందుంచగా కౌన్సిల్ ఆమోదించింది. పట్టణంలోని పేరం పేట రోడ్డు ను మున్సిపాలిటీ నుండి ఆర్ అండ్ బి శాఖకు బదిలీ చేస్తూ చేసిన తీర్మానాన్ని కౌన్సిల్ ప్రతిపాదించారు. పట్టణంలో జగనన్న లేఅవుట్లో రూ. 8 లక్షతో ఏర్పాటు చేయనున్న బోర్ కు నిర్మాణానికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది. పట్టణంలో పలు వార్డుల్లో రూ.1.36 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సీసీ డ్రైన్ ల నిర్మాణానికి రూ. 6,11 వార్డుల్లో రూ. 18.50 లక్షల టెండర్లను కౌన్సిల్ ఆమోదించింది. మూడో వార్డులో పైపులైన్ నిర్మాణానికి రూ 6.50 లక్షల రూపాయలు, మున్సిపల్ భవనానికి లిఫ్ట్ ఏర్పాటు చేయడానికి రూ.25 లక్షల రూపాయలు టెండర్లకు ఆమోదం తెలిపింది. కౌన్సిలర్లు సంకు సురేష్, రమాదేవి, నేట్రు సుబ్బలక్ష్మి, వలవల తాతాజీ నంబూరు రామచంద్రరాజు, ఉగ్గం దుర్గాప్రసాద్ తదితరులు మాట్లాడుతూ పట్టణంలో శానిటేషన్ పై దృష్టి సారించాలని, వర్షాకాలం కారణంగా ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని, కుక్కలు పందులు ఇళ్ల మధ్య తిరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, వీధిలైట్లు రిపేర్లు రాకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు ముప్పిడి వీరాంజనేయులు, కంచర్ల వాసవి రత్నం ,మున్సిపల్ కమిషనర్ పి. భవాని ప్రసాద్ ,ఏఈ సంధ్యారాణి ,మున్సిపల్ సిబ్బంది ఆ యా వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - పెద్దాపురం : ఈనెల 1వ తేదీ నుండి గ్రామాల్లో నిర్వహించే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెద్దాపురం ఆర్డీఓ జె.సీతారామారావు తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని గుడివాడ సచివాలయంలో పర్యటించారు. ఉద్యోగులకు, సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో సీతారామరావు మాట్లాడుతూ ప్రతి ఒక్క లబ్ధిదారుడికి రాష్ట్ర ప్రభుత్వం అందించే పలు ప్రజా సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ట్రైనీ కలెక్టర్ ప్రభాకర్ జైన్, ఎంపీడీవో అశోక్ కుమార్, సర్పంచ్ కనపర్తి సీమదొర, పంచాయతీ కార్యదర్శి ఏ భారతి తదితరులు పాల్గొన్నారు.

మానవత నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర - తాళ్లపూడి : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ, తాళ్లపూడి మండల శాఖ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం స్థానిక సొలస సత్యనారాయణ - దమయంతి కళ్యాణ మండపంలో సంస్థ మండల అధ్యక్షులు జోడాల వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గడిచిన సంవత్సర కాలంలో సంస్థ ద్వారా చేపట్టిన కార్యక్రమాలను ఆయన వివరించారు. సంస్థ గౌరవ చైర్మన్ సింహాద్రి జనార్దన్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ మానవత్వం కలిగి ఉండాలని, మానవ సేవే మాధవ సేవ అని కొనియాడారు. మానవత జిల్లా శాఖ అధ్యక్షులు గంగాధరం ముఖ్య అతిథిగా హాజర య్యారు. మానవత అందిస్తున్న సేవా కార్య క్రమాలను వివరించారు. ఎన్నో కార్యక్రమాలను చే పట్టిన తాళ్లపూడిలో సంస్థ ను అభినందించారు. అనంతరం ఎన్నుకోబడిన నూతన కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కార్యవర్గం అధ్యక్షులు గా సాయన సుబ్బారావు, ఉపాధ్యక్షులుగా అంకేం సురేష్, కార్యదర్శి గా తీగిరిపల్లి దోసాలు, సహాయ కార్యదర్శిగా పెమ్మడి దుర్గాప్రసాద్, కోశాధికారిగా అప్పన వీర హనుమంతరావు, ఈ.సి మెంబెర్లుగా సనపల రాజశేఖర్, విజరపు వెంకట కృష్ణా శ్రీనివాస్, అబ్బిశెట్టి ప్రకాష్, తీగిరిపల్లి రామన్న లు ఎన్నుకోబడ్డారు.

లక్కరాజు శేషకుమారి ఉమెన్ ఎంపవర్‌మెంట్-2023'

విశాలాంధ్ర - కాకినాడ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో శుక్రవాఎరం సెనేట్ హాలులో లక్కరాజు శేషకుమారి ఉమెన్ ఎంపవర్‌మెంట్-2023' కార్యక్రమాన్ని ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ సంకురాత్రి ఫౌండేషన్ మరియు జెఎన్‌టియుకె వారు సంయుక్తంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉపకులపతి ప్రొ జివిఆర్ ప్రసాదరాజు విచ్చేయగా విశిష్ట అతిథులుగా మాజీ కేంద్ర మంత్రి ఎంఎం పళ్లంరాజు, ప్రముఖ హెరిటేజ్ యాక్టివిస్ట్ & ట్రాన్స్‌పోర్ట్ చరిత్రకారులు అనురాధా రెడ్డిలు సంకురాత్రి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ వర్చువల్‌గా పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందుగా లక్కరాజు శేషకుమారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ జివిఆర్ ప్రసాదరాజు వివిధ రంగాలలో లక్కరాజు శేషకుమారి చేసిన సేవలను కొనియాడారు. ప్రతీ విద్యార్థి లక్కరాజు శేషకుమారిని ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. మాజీ కేంద్ర మంత్రి ఎంఎం పళ్లంరాజు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు శేషకుమారిని స్ఫూర్తిగా తీసుకుని సమాజాభివృద్ధికి పాటుపడాలని, ఆమె ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. అనురాధా రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతీ రంగంలోను పురుషులతో పాటు సమానంగా మహిళలకు కూడా సమాన అవకాశాలు కల్పించాలని, దానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. భారతదేశంలోని ప్రముఖ ప్రదేశాలు, హెరిటేజ్ భవనాలు, వారసత్వ కట్టడాల గురించి వివరించారు. లక్కరాజు సత్యనారాయణ (టిక్కు) మాట్లాడుతూ తన తల్లి లక్కరాజు శేషకుమారి జ్ఞాపకార్థం ప్రతీ సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న జెఎన్‌టియుకె మరియు సంకురాత్రి ఫౌండేషన్ సంస్థలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థునులు మాట్లాడుతూ అనురాధా రెడ్డిలా కనీసం 40 దేశాలైనా పర్యటించాలని అనుకుంటున్నామన్నారు. ధైర్యంగా ఉండాలని, సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనాలని స్ఫూర్తి పొందామని విద్యార్థినులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ ఎల్ సుమలత, డైరెక్టర్‌లు, సంకురాత్రి ఫౌండేషన్ ప్రతినిధులు, స్వచ్ఛంధ సేవా సంస్థల ప్రతినిధులు, వైద్యులు, ఇంజనీర్లు, జెఎన్‌టియుకె, శారదా విద్యాలయం, ఆదిత్య విద్యాసంస్థలు, కైట్ విద్యా సంస్థలు, ప్రగతి విద్యాసంస్థల నుండి విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం

విశాలాంధ్ర - పెదపూడి : అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశంలోనే అగ్రస్థానంలో వున్నారని అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. పెదపూడి మండలం రామేశ్వరం గ్రామంలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ కొటికలపూడి చినబాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో కలిసి గడప గడపకు వెళ్లి ప్రజలను కలుసుకుని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను లబ్దిదారులకు వివరించారు.

గడప గడపకు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం : గ్రామంలో ఎమ్మెల్యే ఏ గడపకు వెళ్లిన పెద్ద ఎత్తున స్థానికులు ఎదురువచ్చి హారతిలతో ఘన స్వాగతం పలికారు. పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు.పెదపూడి మండలాన్ని కాకినాడ జిల్లాలో కలపడానికి ఎమ్మెల్యే చేసిన కృషికి రామేశ్వరం ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు పేపకాయల వెంకటలక్ష్మి వెంకటరమణ, సర్పంచి కొటికలపూడి చినబాబు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, ఉప సర్పంచి కొటికలపూడి వరలక్ష్మి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.